అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 25 డిసెంబర్ 2025 పేజీలు : 04

దేశ సంపదను కొల్లగొట్టి దోపిడి దారులకు కాపలాకాయడం ధ్యేయంగా మోదీ పాలన సాగుతోంది

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య , పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

కదిరి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

దేశ సంపదను కొల్లగొట్టి దోపిడి దారులకు కాపలాకాయడం ధ్యేయంగా మోదీ పాలన సాగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. బుధవారం పట్టణంలోని ఎన్జీఓ హోంలో సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ శ్రమ జీవుల సమరాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ వంద సంబరాలు పూర్తి చేసుకుని 101లోకి అడుగు పెడుతున్నామన్నారు. బ్రిటీష్ పాలనను పూర్తిగా తిరస్కరించాలని దేశ ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించి రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు కోసం దేశ నలుమూలల నుంచి అంకిత భావం గల కమ్యూనిస్టులంతా సమీకృతులై సీపీఐ పార్టీని స్థాపించారన్నారు. స్వాతంత్రర్య పోరాటంలో ఏ మాత్రం పాత్రలేని పార్టీలు నేడు అధికారాన్ని కౌవసం చేసుకుని దేశ రాజకీయ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. దేశ సంపదను క ఒల్లగొట్టడం, దోపిడీ దారులకు కాపలాకాయడం ద్యేయంగా మోదీ పాలన సాగుతోందని ఆరోపించారు. దేశంలో మత వాద శక్తులు రోజురోజుకు తమ ప్రభావాన్ని పెంచుకుంటూ లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తున్నాయన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దున్నేవాడిదే భూమి అంటూ వీధి పోరాటాల నుంచి పార్లమెంట్ వరకు పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందన్నారు. మణిపూర్‌లో మహిళ వివస్త్రను చేసి హింసకు గురి చేసి ప్రధాని నోరు ఉండి మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ వికసిత్ భారత్ అంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్నారు తప్పా ఎక్కడా పురోగతి సాధించింది లేదని, కార్మికుల పని 8 గంటల పనిదినాల కోసం సిపిఐ అనేక పోరాటాలతో సాధ్యమైందన్నారు. ఏ ముఖ్యమంత్రినో..ఏ ప్రధానినో.. ఇచ్చింది కాదన్నారు. 18 సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పన కోసం సిపిఐ విశేష కృషి చేసిందన్నారు. మోదీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, విమాన, బ్యాంకులు, ఎల్ఐసి వంటి వాటిని విక్రయానికి పెట్టిందే తప్పా సాధించింది శూన్యం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంతో ప్రైవేటీకరణ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. జనవరి 18న కమ్మంలో జరిగే శత వసంత వేడుకలకు ఐదు లక్షల మందితో కమ్మంలో కదం తొక్కుదామని ఆయన పిలుపునిచ్చారు. సమావేశం కంటే ముందు సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక మదనపల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్, రామచంద్రయ్య, సిపిఐ నాయకులు కాటమయ్య, జింక చలపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యాదవ కళ్యాణ మండపానికి రూ.౨౦లక్షలు నిధులు కేటాయిస్తా

హిందూపురం ఎంపీ బి.కె పార్థసారథి



ఎంపీ బి.కెను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు, మాట్లాడుతున్న ఎంపీ బి. కె పార్థసారథి

పెనుకొండ డిసెంబర్ 24 (ప్రభాతవార్త)

పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంనందు యాదవ కళ్యాణమండపం నిర్మాణానికి రూ.90లక్షలు ఎంపీ నిధులు కేటాయిస్తానని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. బుధవారంపెనుగొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో ఎం పీ బి కే పార్థసారథిని రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,రాష్ట్ర యాదవ సంఘం కార్యదర్శి కొత్తపల్లి నరసింహప్ప,జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మి నరసప్ప,ఆధ్వర్యంలో గోరంట్ల మండల యాదవ కులస్తులు కలిసి గోరంట్లలో యాదవకళ్యాణమంటపానికినిధులు కేటాయించాలని కోరారు. స్పందించిన పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి యాదవ కళ్యాణ మండపానికి ఎంపీ నిధుల నుండి రూ.90 లక్షల మంజూరు చేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ బి.కే. పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బీసీ లకు పెద్దపీట వేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలలో అధిక శాతం పేద వర్గాలు ఉన్నందున వారి ఆర్థిక స్థితిగతులను గమనించి పెద్ద కళ్యాణమండపంలో పెళ్లిళ్లు ఫంక్షన్ లు జరపడం వల్ల ఆర్థిక భారం పెరుగుతుందని గమనించి బీసీలకు తక్కువ ఖర్చు అయ్యే విధంగా కళ్యాణ మండపాలు నిర్మించాలని తలంచి,ఎన్నికల ముందు బీసీలకు కళ్యాణ మండపాలు నిర్మిస్తున్న హామీ ఇచ్చానని ఆ హామీలన్నీ నెరవేరుస్తున్నానని తెలిపారు. గోరంట్లలో యాదవ కళ్యాణమండపం నిర్మాణం, పరిగి మండల కేంద్రంలో వాల్మీకి కల్యాణ మండపం నిర్మాణం, సోమందపల్లిలో సగర ఉప్పర కులస్తులకు భగీరథకళ్యాణమండపం నిర్మాణం, కనగానపల్లెలో కురుబలకు కనకదాసు కళ్యాణమండపం నిర్మాణం, ఒడిసిలో వడ్డెర కులస్తులకు కళ్యాణ మండపం నిర్మాణం, ధర్మవరంలో మైనార్టీలకు కళ్యాణ మండపం నిర్మాణం, అదేవిధంగా దళితుల కోసం అంబేద్కర్ కళ్యాణమండపం నిర్మాణం కు నిధులు కేటాయించి వీటి పనులు త్వరగా పూర్తి అయ్యేవిధంగా పర్యవేక్షిస్తూ పూర్తి చేయిస్తామని తెలిపారు. యాదవుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి పేదలు గౌరవంగా పెళ్లిళ్లు చేసుకునే విధంగా యాదవ కళ్యాణ మండపానికి నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. యాదవ్ కళ్యాణ్ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథికి, పార్లమెంట్ సభ్యులు తో కలవడానికి వచ్చిన శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ని యాదవ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల యాదవ సంఘం నాయకులు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపన ఎంతో కీలకం

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా , డిసెంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా అభివృద్ధిలో పరిశ్రమలుస్థాపన ఎంతోకీలకమని, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సమన్వయంగా కృషిచేయాలని జిల్లాకలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ (డీఐపీసీ) సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపన కోసం సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన అనుమతి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించి, వాటికి సంబంధిత శాఖలు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సమావేశంలో కుదిరిన ఒప్పందాల అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12సంస్థలు పెట్టుబడులుపెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. వీటి ద్వారా రూ.6,175 కోట్ల పెట్టుబడులతో 13,426 మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ పరిశ్రమలకు అవసరమైన 3,835 ఎకరాల భూమి కేటాయింపులు, ఇతర అనుమతులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న రాంప్ అవగాహన కార్యక్రమాల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పీఎంఈజీపీ, విశ్వకర్మ కార్యక్రమాల అమలును పటిష్టంగా చేపట్టాలని సూచించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఐడిపి పథకం కింద 10 యూనిట్లకు సంబంధించిన పెట్టుబడి రాయితీని వెంటనే మంజూరు చేయాలన్నారు. హిందూపురం పారిశ్రామిక వాడలో కాలుష్య నియంత్రణకు సంబంధించి తగిన చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలని, జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమలను గుర్తించి తనిఖీలు నిర్వహించి మార్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు, డీఆర్డీఏ పీడీ నరసయ్య, ఏపీఐఐసీ జెడ్ఎం, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఎల్డీఎం, డీఎల్డీఓ, ఎఫ్ఏపీపీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల జీతాల కోసం కార్మికులు కలెక్టరేట్ ముట్టడి

గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరుగా ఉన్న బిల్డింగ్ అప్రూవల్ పై దృష్టి పెట్టని జిల్లా పంచాయతీ అధికారి

నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళుతున్న పంచాయతీ కార్మికులు.

అనంతపురం రూరల్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీలకు ఆదాయ మార్గంగా ఉన్న బిల్డింగ్ అప్రూవలను నిలిపేసిన జెసి, గ్రామాల్లో బిల్డింగ్ నిర్మించుకోవాలంటే అహుడా అప్రూవల్ లు తీసుకొని గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయం మొత్తం అహుడా కు వెళుతుండంతో వీటి పైన ప్రజా ప్రతినిధులు గాని, జిల్లా పంచాయతీ అధికారులు గాని దృష్టి పెట్టకపోవడం వల్లనే పంచాయతీ కార్మికులకు ఇవాళ జీతాల చెల్లించలేని పరిస్థితిలోగ్రామపంచాయతీలో ఉండడానికి కారణమని పలువురు వాపోడం జరుగుతుంది. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో, నేడు జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున, స్థానిక సంఘమేస్ సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ముకట్లలో గడ్డి వేసుకొని తింటూ, విన్నుత్నంగా నిరసన తెలుపుతూ, ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ఆఫీస్ గేటు ముందర బైఠాయించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు హెచ్. మధు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీఐటీయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆర్వి.నాయుడు, నాగేంద్ర కుమార్, జిల్లాఉపాధ్యక్షులు మన్నిల రామాంజనేయులు, సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ, గ్రామ పంచాయతీల జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాల్ ,ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ పాల్గొని వారు మాట్లాడుతూ, జిల్లాలో అనేక గ్రామపంచాయతీలలో నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా బకాయిలు పెట్టారని, అనేక రోజులుగా స్థానికంగాఉన్నకార్యదర్శులకు, సర్పంచులకు, మొరపెట్టుకున్న స్పందించని కారణంగా గత రెండు రోజుల నుంచి కలెక్టర్ ఆఫీస్ వద్ద రిలే దీక్షలు చేసి, నేడు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నామని, పంచాయతీలలో ఉన్న నిధులన్నీ పక్కదారిన పడుతున్నాయని, ఉన్న నిధులను 50 శాతం మేరకు మొదట కార్మికులకు వేతనాలు చెల్లించాలని జీవోలు చెబుతున్న, ఇవేమీ పట్టని స్థానిక కార్యదర్శులు, సర్పంచులు ఇద్దరు ఏకమై పంచాయతీలలో ఉన్న నిధులన్నీ స్వాహా చేస్తున్నారని, మరో రెండు మూడు నెలలలో సర్పంచులు పదవీకాలం ముగుస్తున్నదని, ఆలోపే తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లుల రూపంలో డబ్బులు కాజేస్తున్నారని మండిపడ్డారు, నెలల తరబడి కార్మికులకు జీతాలు రాకుంటే వారు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని, ఎలా బతుకుతారు అంటూ ఆవేదన చెందారు, ఇంటి అద్దెలు కట్టలేదని మిగతా 3 లో...

టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ఘన స్వాగతం పలికిన మడకశిర ప్రజలు..

అడుగడుగునా ఎమ్మెల్యే రాజు పై పూల వర్షం కురిపించిన ప్రజలు.

టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు గజమాల వేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు , టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే రాజుకు ఘనంగా సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ డిసెంబర్ 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో నిరంతర శ్రామికుడు ఎన్నో ఒడిదుడుకులు ఎదురొడ్డి పార్టీ కోసం ప్రతిపక్షంలో తనపై 56 అక్రమ కేసులు కట్టించుకొని ఎన్నో సమస్యల ను ఎదుర్కొని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పార్టీ కోసం పడిన కష్టాలను గుర్తించి ఎమ్మెల్యే రాజుకు నాలుగు పదవులను కట్టబెట్టారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పార్టీ కోసం అలుపెరుగని పోరాటం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత టిటిడి బోర్డు మెంబర్ గా. మరియు సత్య సాయి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా మడకశిర నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,ప్రజలు పెద్దఎత్తునపాల్గొని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు కనువిని ఎరుగని రీతిలో వివిధ రకాలపూలతో మంగళవాద్యాల నడుమ బానసంచార పేలుస్తూ పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తనస్వగృహంలో పూల మాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. బుధవారం ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ : టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకులు, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ బహిరంగ సభ ద్వారా తెలుపుతున్నామన్నారు.కూటమి ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు మడకశిర పట్టణంలో 16 కోట్లకు నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. డిఫెన్స్ పరిశ్రమ,వక్క మార్కెట్, రాష్ట్రంలోనే అతి పెద్ద సోలార్ హబ్, నియోజకవర్గంలో తాగునీటి సమస్య, తీర్చడం, రైతుల దగ్గర లంచం లేకుండా ఉచితంగా విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేయడం, అన్ని పంచాయతీలలో సిసి రోడ్లు వేయడం,మొట్టమొదటిసారిగా చరిత్రలో నిలిచే పోయే విధంగా గుడిబండ, అమరాపురం చెరువులకు కృష్ణ జలాలు నింపే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. యువత ఉద్యోగ అవకాశాలు లేక కర్ణాటక ప్రాంతానికి వలసవెళ్లిన వలస కార్మికుల కోసం పట్టణంలోఖిగార్మెంట్స్ ను ప్రారంభించి మహిళలకు యువతకు ఉపాధి కల్పించామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుంది అన్నారు. పెనుగొండ నుంచి మడకశిరకు హంద్రీనీవా బైపాస్ కెనాల్, రాళ్లపల్లి రత్నగిరి రిజర్వాయర్ల నిర్మాణం వంటి కార్యక్రమం చేస్తామన్నారు, వైసిపి ప్రభుత్వ పాలనలో మడకశిర నియోజకవర్గంలో ఒక సెంటీమీటర్ రోడ్డు వేయకుండా నియోజకవర్గం అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం స్థానిక వైసిపి మాజీ ఎమ్మెల్యే కలెక్షన్ల కోసం నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడం జరిగిందని ఓ బ్లూ పత్రికలో మడకశిర కు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం ఎప్పుడు మంజూరు చేస్తారని మంత్రి ఇచ్చిన హామీని ఎప్పుడు నెరవేరుస్తారని తప్పుడు రాతలు రాయడం జరిగింది, అది కేవలం మడకశిర నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రజలకు అవసరమైనది రైతులకు అవసరమైన ఈ ప్రాంత చిరకాల వాంఛ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ధర్నాలు చేసి ఈ ప్రాంతానికి ఆర్డిఓ కార్యాలయం చాలా అవసరం ఉందని గతంలో ఎన్నోసార్లు వివరించడంతో కూటమి ప్రభుత్వంలో మడకశిరకు ఆర్డిఓ కార్యాలయాన్ని మంజూరు చేసిన విషయం జీర్ణించుకోలేక , హోం మంత్రి హామీ ఇవ్వకపోయినా మడకశిరలో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం అవసరం లేకున్నా ఓ బ్లూ పత్రికలో కథనం రాయడం జరిగింది, మడకశిర పట్టణంలో గతంలో మీరు రెండు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ కా విభజిస్తే అందులో ఎస్సై పోస్టింగ్ లేకుంటే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మడకశిరకు ఎస్సై పోస్టులను నియమించడం జరిగింది, ఈ ప్రాంతంలో ఉన్న కొంతమంది వైసీపీ నాయకులకు అక్రమ కర్ణాటక మద్యం అమ్మిన కేసుల గురించి మరియు కొంతమంది రౌడీషీటర్ల కేసుల గురించి పెనుగొండకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉన్నందున మడకశిరకు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం కావాలని ఓ పత్రికలో కథనం రాసుకుంటే ప్రజలకు అవసరం లేకున్నా కూడా వీళ్లు అవసరముంది అని సోషల్ మీడియాలో ఓ పత్రికలో అసత్య రాతలు రాస్తే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరిస్తున్నామన్నారు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ సైకో బ్యాచ్ నాయకులు ఏర్పాటుచేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి గర్భిణీ స్త్రీని హింసించి గర్భవతి మీద కాలితో తన్నిన వైసీపీ సైకోను కూటమి ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థ ఇచ్చిన ట్రీట్మెంట్ భవిష్యత్తులో మహిళల పైన కానీ. కార్యకర్తల జోలికి ఏ ఒక్క వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరైనా సరే వచ్చి ఎవరికైనా ఇబ్బంది పెట్టిన ఇదేవిధంగా పోలీసుల ద్వారా ట్రీట్మెంట్ ఉంటుందన్నారు, సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దొంగతనం చేస్తే అలాంటి దొంగను అరెస్టు చేయకుండా కొంతమంది వైసిపి నాయకులు పంచాయితీ చేసి కప్పిపెడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దొంగతనం జరిగిన కేసును ఓపెన్ చేస్తే ఆ కేసులో ముద్దాయి అయినా వ్యక్తిని జగన్మోహన్ రెడ్డి వెనకేసుకుని రావడం చిన్న దొంగతనం అనడం కేవలం వైసీపీ పార్టీ నాయకులకే చెందుతుందన్నారు, మడకశిర నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడకుండా కూటమి నాయకులు పని చేస్తా ఉంటే ఓ బ్లూ పత్రిక వైసీపీ నాయకులు భూతద్దం వేసుకొని వెతికిన దొరకనంత విధంగా అభివృద్ధి కార్యక్రమాలు బస్సులు లేకుండా చేస్తున్నామన్నారు, భవిష్యత్తులో నియోజకవర్గంలో అవినీతి జరగకుండా పనిచేస్తాన్న వున్నారు. త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో 100 కూటమి అభ్యర్థులను గెలిపించి మడకశిర నియోజకవర్గంలో మరియు సత్యసాయి జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే విధంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు, సత్యసాయి జిల్లాలో ఉన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులతో సమన్వయం చేసుకొని పార్టీ అధినాయకత్వం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామన్నారు,నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల వెనకాల తిరిగితే పదవులు రావని గ్రామస్థాయిలో ఉన్న కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతం చేసి ప్రజల్లో మంచి ఆలోచన ఉండేవిధంగా ఎవరు ఉంటారో అలాంటి వాళ్లకే పదవులు వస్తాయన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. మైనార్టీ డైరెక్టర్ భక్తార్. మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, అన్ని మండల సింగల్ విండో అధ్యక్షులు మండల కన్వీనర్లు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

గర్భిణీ పై దాడి చేసిన అజయ్ కు జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదు

- తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితువు పలికిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్

కదిరి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

తనకల్లు మండలం ముత్యాల వారి పల్లెలో జగన్ బర్త్డే వేడుకల్లో నిండు గర్భిణీ పై దాడి చేసిన అజయ్‌కు జనసేన పార్టీకి ఎటువంటి సంబంధం లేదని అజయ్ కు జనసేన పార్టీలో సభ్యత్వం కూడా లేదని... అజయ్ పక్కా వైసీపీ కార్యకర్త అని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసిపిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బర్త్ డే వేడుకల్లో పాల్గొనేది వైసిపి కార్యకర్తలని ఆ విషయం గ్రహించాలని హితువు పలికారు. స్టార్ హీరో పవన్ కళ్యాణ్ కు అభిమానులు అన్ని పార్టీల్లో ఉంటారన్నారు. పనిగట్టుకొని వైసీపీ సోషల్ మీడియా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. వైసీపీ అనుకూల మీడియా తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు అజయ్ అనే వ్యక్తి ఏ రోజు జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదన్న విషయం తెలుసుకోవాలన్నారు. ఒక వ్యక్తిని ట్రాప్ చేసి ఆ వ్యక్తి మాటలు పరిగణలోకి తీసుకొని దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళలను గౌరవించే పార్టీ జనసేన పార్టీ అని నిండు గర్భిణీ పై వైసీపీ కార్యకర్త దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తప్పుడు ప్రచారాలు తప్పుడు మాటలు మాట్లాడటం వైసిపికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మహిళల జోలికి వస్తే తాట తీయమని చెప్పింది డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని తెలిపారు.వైసీపీ కార్యకర్తపై పోలీసుల స్పెషల్ ట్రీట్మెంట్ పూర్తి స్థాయిలో సమర్థిస్తున్నామన్నారు ఇప్పటికైనా వైసీపీ సోషల్ మీడియా కొందరు జర్నలిస్టులు వాస్తవాలు తెలుసుకుంటే మంచిది అన్నారు. జనసేన పార్టీ పై బురద చల్లాలని చూస్తే అంతే స్టైల్ లో బదులిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ హితువు పలికారు.

కనేకల్లులో హిందూ సమ్మేళనకు కళ్యాణ్ స్వామికి ఆహ్వానం

కనేకల్లు డిసెంబర్ 24 ప్రభాతవార్త

కళ్యాణ్ స్వామిని ఆహ్వానిస్తున్న విహెచ్పి సభ్యులు

కనేకల్లులో నేడు జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి బళ్లారి కళ్యాణ స్వామిని ఆహ్వానించిన హిందూ సమ్మేళన సమితి సభ్యులు కనేకల్ మండల కేంద్రంలోని గ శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణమునందు గురువారం హిందూ సమ్మేళన సమితి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా కళ్యాణ స్వామీజీ ని ముఖ్య వక్తిగా, లక్ష్మణ్ జి , అధ్యక్షులు అయోధ్య రామి రెడ్డి వేదికను అలంకరించి హిందూ సమాజానికి వారి యొక్క సందేశాన్ని తెలియజేస్తారు. కావున మన కనేకల్ మండల ప్రాంతంలో గల హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ సకుటుంబ సపరివారంగా ఈ కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా హిందూ సమ్మేళనం సమితి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయోధ్య రామిరెడ్డి వేలూరు మరియప్ప హనుమాపురం జయరాం చౌదరి మాల్యం శరభన్నగూడ కనేకల్ ముత్తుస్వామి మరియు హిందూ సమితి సమ్మేళన సభ్యులు ఆహ్వానించారు

నేడే క్రీస్తు జన్మదినం

అంగరంగ వైభవంగా ముస్తాబైన అనుంపల్లి శారోన్ న్యూ జేరుషాలేం చర్చ్..

శెట్టూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త

విద్యుత్ దీపాలతో ముస్తాబైన శారోన్ న్యూ జేరుషాలేం చర్చ్

ప్రతీ ఏడాది డిసెంబర్25న క్రైస్తవులు క్రీస్తు జననదినం అనగా(క్రిస్మస్)వండుగను ప్రపంచ వ్యాప్తంగా యేసును నమ్మిన బిడ్డలు ఎంతో భక్తి శ్రద్ధలతో క్రీస్తును కొలుస్తారు. నేడు జరిగే క్రిస్మస్ పండుగకు ముందుగానే మండల పరిధిలో ఆయా గ్రామాలలో ఉన్న చర్చిలను రంగు రంగుల విద్యుత్ దీపాలు నక్షత్రాలతో ఆకర్షణీయ్యంగా ముస్తాబు చేశారు.అయితే మండల పరిధిలోఉన్న అన్నుపల్లి గ్రామంలో శారోన్ న్యూ జేరుషాలేం చర్చ్ ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఉన్న క్రీస్తు భక్తులు తమ గృహాలలో పిండివంటలు తీపి వంటకాలతోఎంతో సంతోషంగా గడుపుతారు. అలాగే ఈ పండుగ ఎంతో రమణీయ్యంగా జరుపుకుని క్రీస్తుజననం గూర్చిన బోధనలను విని ప్రతి ఒక్కరూ తమ పాప పరిహారం కొరకు ప్రార్థనలు చేసుకొంటూ ఈ వేడుకను జరుపుకొంటారు.

మడకశిర రాజేశ్వరికి పిహెచ్ డి ప్రధానం చేసిన ద్రవిడ యూనివర్సిటీ

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త

రాజేశ్వరి

పట్టణానికి చెందిన మడకశిర రాజేశ్వరి ప్రాచీన తెలుగు సాహిత్యంలో చేసిన పరిశోధనకు గాను ద్రావిడ విశ్వవిద్యాలయం(కుప్పం) వారు పీహెచ్ డీ పట్టాను ప్రదానం చేశారని రాజేశ్వరి తెలిపారు వివరాల్లోకెళితే బలిజేపల్లి లక్ష్మీకాంత కవి విరచిత సత్యహరిశ్చంద్రియం సమగ్ర నాటక నిర్మాణశిల్పం అనేఅంశంపై ఆచార్యఎ.కె.వేణుగోపాలిరెడ్డి పర్యవేక్షణలో పరిశోధన చేశామన్నారు. ఈ పరిశోధనలో ప్రాచీన నాటక సాహిత్యంలోని నిర్మాణ శిల్పాన్ని విశ్లేషణతో పాటు, ఆధునిక సమాజంలో క్రమంగా కనుమరుగవుతున్న సత్యం, ధర్మం, న్యాయం వంటి మహోన్నత విలువల ప్రాసంగికతను వివరించారు. మానవ స్వభావంలోని అంతర్లీన లక్షణాలను లోతుగా అధ్యయనం చేసి, వాటిని నేటి సామాజిక పరిస్థితులతో పోల్చి సన్మార్గంలో పయనించే విధానాన్ని గురించి పరిశోధన చేశారని ఈ పరిశోధనకు గాను ద్రావిడ విశ్వవిద్యాలయం మడకశిర రాజేశ్వరికి డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసిందని తెలిపారు ఈ సందర్భంగా అధ్యాపకులు బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

ప్రమాదవశాత్తు హెచ్ఎల్సి కాలువలో పడి వివాహిత మృతి

డి.హిరెహాళ్ డిసెంబరు 24 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు మృతి చెందిన వరలక్ష్మి (ఫైల్ ఫోటో)

ప్రమాదవశాత్తు హెచ్ ఎల్ సి కాలువలో పడి వరలక్ష్మి(27) మంగళవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి బుధవారం తెలిపారు. ఎ.ఐ. అందించిన వివరాల మేరకు డి హీరేహాల్ మండల కేంద్రానికి చెందిన మృతురాలిని గత ఐదు సంవత్సరాల క్రితం బొమ్మనహాళ్ మండలం మైలాపురం గ్రామానికి చెందిన నవీన్ కు వివాహం చేసినట్లు ఆయన చెప్పారు. భార్య, భర్త ఇద్దరు కర్ణాటక రాంపురలో షాపింగ్ చేసుకొని మోటార్ సైకిల్ పై స్వగ్రామం కు వెళ్తుండగా తిరుగు ప్రయాణంలో మంగళవారం రాత్రి మార్గమధ్యంలో డి.హిరెహాళ్ మండలం చెర్లోపల్లి కాలువ గట్టు మీద ప్రమాదం చోటుచేసుకుందన్నారు. ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ కాలువగట్టు బ్రిడ్జ్ అదుపుతప్పి మోటార్ సైకిల్ తో పాటు కింద పడి పోగా వెనుక కూర్చున్న మృతురాలు కాలువలోకి పడి కొట్టుకు పోయిందని ఎస్ఐ తెలిపారు. ఆమె భర్త మృతురాలి అన్నదమ్ములు రమేష్, బసవరాజు, ఆమె తల్లి నాగమ్మలకు తెలుపగా, వెంటనే వారు పోయి కాలువలో వెతకగా గొడిసెలపల్లి సమీపంలో ఆమె లభ్యమైనదన్నారు. వారు వెంటనే చికిత్స కోసం బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయిందని ధ్రువీకరించడం జరిగిందని ఎస్ఐ చెప్పారు. ఋతురాలి మరణం విషయం ఆమె అన్న రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై వివరించారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన సి అండ్ ఐజీ మిషన్ చర్చ్

కంబదూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ,ప్రధాన సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ ను నేడు జరిగే క్రిస్మస్ వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. చర్చి కమిటీ సభ్యులు ప్రత్యేక విద్యుత్ దీపాలతో చర్చ్ ప్రాంగణాన్ని అలంకరించారు. ఎన్నడు లేని విధంగా చర్చి టవర్ పై ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసే విధంగా ఏర్పాటుచేసిన హైడ్రోజన్ బెలూన్ పలువురిని ఆకర్షిస్తుంది. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని గురువారం ఉదయం 10 గంటలకు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు చర్చి ఫాదర్ జేమ్స్ , చర్చి కమిటీ సభ్యులు తెలిపారు.

సిరివరంలో చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజీలు

-పట్టించుకోని అధికారులు -సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతామన్న ప్రజలు

లేపాక్షి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

చెత్తాచెదారంతో నిండిన డ్రైనేజి కాలువలు

లేపాక్షి మండల పరిధిలోని సిరివరం గ్రామంలో డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండి దోమలకు నిలయంగా మారాయి. ఎక్కడ చూచిన డ్రైనేజీల్లో మురుగునీరు నిలిచిపోతోంది. చెత్తాచెదారం కుళ్ళి దుర్వాసన వెదజల్లుతోంది. ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగటిపూటే దోమ కాటుకు గురవుతున్నట్టు వారు వాపోతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శికి, సర్పంచుకు పలుమార్లు తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని డ్రైనేజీల్లో పిచ్చి మొక్కలు పెరుగగా మరికొన్ని డ్రైనేజీలు పూర్తిగా మూసుకుపోయాయి. దీంతో నీరు రహదారులపైకి వస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు కార్యదర్శితో పాటు ఎంపిడిఒకు కూడా తెలియజేశామని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టకపోతే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతామని ప్రజలు పేర్కొంటున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్

కంబదూరు, డిసెంబర్24, ప్రభాత వార్త

కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామం నుంచి పొరుగు రాష్ట్రమైన కర్ణాటక ప్రాంతానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతం వద్ద ట్రాక్టర్లను పట్టుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు కంబదూరు ఎస్సై లోకేష్ బుధవారం మీడియాకు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం జరిమానా విధించి అరెస్ట్ చేసిన వ్యక్తులను తహశీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు పోలీసులు వెల్లడించారు. అక్రమంగా ఇసుకను సరిహద్దు దాటిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరించారు.

రెండు మోటారు సైకిళ్లు ఢీ.. ఒకరు మృతి

బెలుగుప్ప, డిసెంబర్ 24 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి

బెలుగుప్ప మండల పరిధిలో వెంకటాద్రిపల్లి క్రాస్‌లో రెండు మోటారు సైకిళ్లు ఢీకొని బోరంపల్లి గ్రామానికి చెందిన బోయ బొజ్జన్న(40) అక్కడికక్కడే మృతి చెందాడు. ముదిగల్లు గ్రామానికి చెందిన బోయ దేవ (28) కాలు పూర్తిగా విరిగిపోయింది.పోలీసులుతెలిపిన వివరాల మేరకు.. బోరంపల్లి గ్రామానికి చెందిన బొజ్జన్న ఎర్రగుడి గ్రామంలో జరుగుతున్న ఊరి దేవరకు వెళ్లి స్వగ్రామానికి వెళ్తూ ఉండగా ముదిగల్లు గ్రామానికి చెందిన బోయ దేవ ఎర్రగుడి ఊరి దేవరకు వస్తూ ఉండగా ప్రమాదం సంభవించిందని ట్రైనింగ్ ఎస్సై మహేష్ తెలిపారు. దేవను చికిత్స నిమిత్తం అనంతపురం పట్టణ ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

లచ్చానుపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి జాతర

గుత్తి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



అమ్మవారిని దర్శించుకున్న నాయకులు

మండలంలోని లచ్చానుపల్లి గ్రామంలో బుధ వారం పెద్దమ్మ తల్లి గ్రామ దేవర జాతర ఉత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. దాదాపు 20 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఉత్సవం కావడంతో ఇంటింటా పండుగ వాతావరణం నెలకొంది. గుంతకల్లు ఎమ్మెల్యే తనయుడు ఈశ్వర్, సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామి, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, వైకాపా నాయకులు మంజునాథరెడ్డి, ఘంటా నరహరి, మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, జనసేన కన్వీనర్ పాటిల్ సురేష్, తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. జన రద్దీని నియంత్రించేందుకు అర్బన్ సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. వందల సంఖ్యలో వాహనాలు రావడంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది.

ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

: సిడిపిఓ సూపర్‌వైజర్ రమాదేవి

బెలుగుప్ప, డిసెంబర్ 24 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో రెండు అంగన్‌వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటికి దరఖాస్తు చేసుకోవడానికి సిడిపిఓ సూపర్‌వైజర్ రమాదేవి విలేకర్లకు తెలిపారు. వెంకటాద్రిపల్లి అంగన్‌వాడీ-2లో ఓసి మహిళకు, నరసాపురం గ్రామానికి చెందిన అంగన్వాడి బిసిఏ మహిళకు అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి తన సొంత గ్రామం, పదవ తరగతి పాసై సర్టిఫికెట్లను కళ్యాణదుర్గం కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

నేడే హిందూ సమ్మేళనం

బెలుగుప్ప, డిసెంబర్ 24 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో హిందూ సమ్మేళనంను నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. భారతదేశానికి ఆత్మ హిందూధర్మరం, హిందూ సంస్కృతి స్వామి వివేకానంద హిందువుగా జీవించి, హిందువుగా గౌరవించి ప్రపంచానికి చాటి చెప్పారు. ఆ లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం 1925 సంవత్సరం నుంచి పని చేస్తోంది. 2025 సంవత్సరాల నాటికి ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహిస్తామని హిందూ సమ్మేళన సమితి ముఖ్య అతిథి శ్రీ గురు సేవా నంద స్వామి, ప్రచార లక్ష్మణ్ పాల్గొంటారు. మనమంతా హిందువులం, బంధువులం ఆత్మవిశ్వాసాన్ని నిర్మాణం చేయడమే హిందూ సమ్మేళనం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. సాయంత్రం 3 గంటలకు మండలంలో నిర్వహించే కార్యక్రమంలో హిందువులంతా పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

ఆ 8 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ రూ.3.74 లక్షల సాయం అందజేత

- మంత్రి సవితమ్మ చేతుల మీదుగా...గోరంట్ల మండల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

గోరంట్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మంత్రి

చెక్కుల పంపిణీలో పాల్గొన్న మండల నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల జీవితాలకు సంజీవినిగా మారిందని మంత్రి సవితమ్మ అభిప్రాయపడ్డారు. వివిధ అనారోగ్య సమస్యలతో పాటు పలు ప్రమాదాల ద్వారా ఆర్థికంగా చితికిపోయిన గోరంట్ల మండలంలోని పలు కుటుంబాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి సవితమ్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, పాలసంద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచు సరోజ నాగేనాయక్‌ల సమక్షంలో లబ్ధిదారులకు మంత్రి చెక్కులను అందజేశారు. ఇందులో భాగంగా కొండాపురం వెంకటరమణమ్మకు 92,038 వేలు, గోరంట్ల రత్నమ్మకు 28,920, గోరంట్ల గాయత్రికి 17 వేలు, గోరంట్ల నందినికి 30,028, రూబిఎన్ తండా హరికృష్ణకు 37,712, కల్లితాండ నరసింహకు 44,950, జీవనవాండ్లపల్లి నేహాంత్‌కుమార్‌కు 83,520, గోరంట్ల చంద్రకళకు 60,262 వేల చెక్కులను లబ్ధిదారులకు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుబ మహేంద్ర, డీలర్ రమేష్, షణ్ముఖనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కరుణామయుడైన యేసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలి

-క్రిస్మస్‌డే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

కరుణామయుడైన యేసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. గురువారం జరుగనున్న క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆయన క్రైస్తవులకు బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ యేసు ప్రభువు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని లోక రక్షకుడు తన బోధనల ద్వారా మానవాళికి సన్మార్గంవైపు నడవాలని మార్గనిర్దేశం చేశారన్నారు. నిస్సహాయులపై కరుణ, ప్రేమ, క్షమ, సహనం, ధాతృత్వం, త్యాగం కలిగి ఉండాలని బోధించారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని క్రైస్తవులందరూ క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

బంగారాన్ని మెరుగు పట్టిస్తామంటూ ఘరానా మోసం..!

-2.5 తులాల బంగారు గొలుసుతో పరారైన ఇద్దరు వ్యక్తులు

-లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించిన బాధిత మహిళ

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

బంగారాన్ని మెరుగు పట్టిస్తామంటూ ఇద్దరు వ్యక్తులు ఒక వివాహిత మహిళ వద్ద నుండి 2.5 తులాల బంగారు గొలుసుతో (దాదాపు 3 లక్షల రూపాయలు విలువ) ఊడాయించిన ఘటన బుధవారం ఉదయం మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో జరిగింది. బాధితురాలు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే...బంగారు, వెండి, ఇత్తడి వస్తువులను మెరుగు పట్టిస్తామంటూ ఉదయం ఇద్దరు వ్యక్తులు గ్రామంలో కలియతిరిగినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఒక మహిళ వారిని ఇంటికి పిలువగా తొలుత ఇత్తడి వస్తువులకు వారు మెరుగు పట్టించి ఇచ్చినట్లు తెలిసింది. ఆపై సదరు మహిళ ఒంటిపై ఉన్న బంగారు గొలుసును గమనించిన మోసగాళ్ళు దాన్ని తీసిఇస్తే మెరుగు పట్టించి ఇస్తామని చెప్పి గొలుసు తీయించి దాన్ని సదరు మహిళతోనే ఒక పాత్రలో నీళ్ళు తెప్పించి అందులో గొలుసును వేయించి ఆపై పసుపు, ఇతర రంగులు అందులోకి పోసి కొద్ది సేపటి తరువాత గొలుసు తీసుకోవాలని సూచించారు. ఆమె పాత్రలో చేయిపెట్టి వెతకగా గొలుసు కనబడలేదు. మోసగాళ్ళు ఆమెను ఏమార్చి పాత్రలోని బంగారు గొలుసును మాయంచేసి అక్కడి నుంచి ఊడాయించినట్లు తెలిసింది. ఈ ఘటన జరిగిన సమయంలో మోసపోయిన మహిళ భర్త కూడా ఇంట్లోనే ఉండగా వెంటనే తేరుకున్న వారు మెరుగు పట్టిస్తామని వచ్చిన వ్యక్తుల కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో చివరికి పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా కలేకుర్తి లాలెప్ప

కనేకల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త

పార్లమెంటు ఉపాధ్యక్షున్ని సన్మానిస్తున్న తెదేప నాయకులు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనేకల్ మండలం మాజీ కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప కి తెలుగుదేశం పార్టీ అనంతపు రం పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా తెదేపా పార్లమెంటు ఉపాధ్యక్షుడు కలెకుర్తి లాలెప్ప మాట్లాడుతూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ మరియు ఉపర సంఘం రాష్ట్ర సభ్యులు ఆనందరాజు మాట్లాడుతూ పార్టీ కోసమే తన జీవితాన్ని త్యాగంచేసిన కనేకల్ మండలం సీనియర్ నాయకుడైన లాలెప్పకి ఈ పదవి ఇచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. చాలా ఏండ్లుగా పార్టీనే నమ్ముకుని పార్టీ కోసం ఆహోర్నిశలు శ్రమించి కనేకల్లు మండలంలోని పెద్దన్న పాత్ర పోషించి ప్రతి ఒక్కరు మన్నులు పొందిన వ్యక్తి లాలెప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ .యార్డ్ సభ్యులు చాంద్బాషా మాజీ ఎంపీపీ కవిటు బూబ్ ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా కురుబ నాగరాజు మిల్లు నాగప్ప కేసులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం సికె పల్లి తాలూకా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ ఉద్యోగుల సికె పల్లి తాలూకా కమిటీ సభ్యులు

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం చెన్నేకొత్తపల్లి తాలూకా కమిటిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈతాలూకా కమిటీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలకమిషనర్‌గా మురళి,భాస్కర్‌రెడ్డి, ఓబులేష్ లు వ్యవహరించారు. చెన్నేకొత్తపల్లి తాలూకా అధ్యక్షుడిగా మలేరియా అసిస్టెంట్ శ్రీనివాసులు, సెక్రెటరీగా హాస్టల్ వార్డెన్ శ్యామల, ఆర్గనైజర్ సెక్రెటరీగా రామలక్ష్మమ్మ సూపర్వైజర్, డాక్టర్ రవి నాయక్ మెడికల్ ఆఫీసర్ అసోసియేట్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌గా అనిత ఏఎన్ఎం, జాయింట్ సెక్రెటరీగా పార్వతి ఏఎన్ఎం, జాయింట్ సెక్రటరీగా శ్రీలక్ష్మి ఏఎన్ఎం, ట్రెజరర్‌గా హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీగా రాధిక ఏఎన్ఎం, జాయింట్ సెక్రటరీగా రమాదేవి ఏఎన్ఎం, జాయింట్ సెక్రటరీ మహేష్ వెల్ఫేర్ అసిస్టెంట్ సచివాలయంలను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. వీరందరికీ జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎన్నిక పత్రం అందించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన తాలూకా ప్రెసిడెంట్ శ్రీనివాసులు, ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

సద్గురు భంభం బాబా స్వాముల వారి దీక్షా ప్రధానం

రామగిరి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

దీక్షా కంకణాన్ని భక్తులకు అందిస్తున్న కబీర్ కిరణ్‌స్వామి

మండలంలోని పేరూరు గ్రామంలో శ్రీసద్గురు భంభం బాబా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం శ్రీసద్గురు భంభం స్వాముల వారి దీక్షా ప్రధానం కార్యక్రమాన్ని గురువు శ్రీభంక బీర్ కిరణ్‌స్వామి చేతుల మీదుగా జరిగింది. భంభం పీఠాధిపతులు సద్గురు భం అన్వారాధనంద స్వామి కృషితో ఆయన కుమారుడు ఆధ్యాత్మిక వారసుడు కబీర్ కిరణ్‌స్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. 21 రోజులు ఈ దీక్ష కార్యక్రమం ఉంటుందని దీక్ష ఉన్న రోజుల్లో ఉదయం 8 గంటల నుంచి 10 గంటలలోపు మాత్రమే భోజనం తీసుకోవాలని ఆ రోజంతా కూడా మంచి నీరు కూడా భక్తులు తీసుకోరు. రోజుకు నాలుగు స్నానాలు ఆచరించి ధ్యానంలో దీక్షలో ఉంటారన్నారు. దీక్షా నియమనిబంధనలు తెలియజేసి భక్తులకు స్వామివారి స్వహస్తాలతో దీక్షా కంకణాలను అందించారు. అనంతరం 9గంటలకే వారికి దీక్షతీసుకున్న భక్తులకుఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. భోజనం, నీరుతీసుకోవడానికి మట్టిపాత్రలే వినియోగించాలన్నారు. పేరూరుతోపాటు కంబదూరు మండలం చెన్నంపల్లి, కనగానపల్లి మండలం కేఎన్ పాళ్యం, శజవపురం, మద్దచెరువు, మండలంలోని తిప్పేరెడ్డి కొట్టాల, దుబ్బారపల్లి శ్రీసద్గురు భంభం సేవాసమితి సభ్యులందరు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఏపీజేఎఫ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నియోజకవర్గ ఏపీజేఎఫ్ అధ్యక్షుడు గా బాబాఫకృద్దీన్

సోమందేపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త



ఏపీజేఎఫ్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల దృశ్యం

నవమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఉమ్మడి అనంతపురం ఏపీజేఎఫ్ అధ్యక్షుడు రామాంజి నేయులు, పేర్కొన్నారు. స్థానిక అంబాభవానీ గుడిలో బుధవారం ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి,పెనుకొండ నియోజకవర్గ ఏపీజేఎఫ్ అధ్యక్షుడు గా బిగ్ టీవీ రిపోర్టర్ బాబాఫకృద్దీన్ నీ ,ఉపాధ్యక్షురాలు గా మాస్ టీవీ నందిని నీ ఎన్నుకొన్నారు ఈసందర్భంగా యూనియన్ జిల్లాఅధ్యక్షులు రామాంజినేయు లు, గౌరవ అధ్యక్షులు రవిచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్ట్ అని,ఎటువంటి సమస్యలు ఉన్నవాటిని అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తున్నామని,సమాజం కోసం పని చేసే ప్రతి జర్నలిస్ట్ కి కూడా సమస్యలు ఉంటాయని,వాటిని ఏపీజేఎఫ్ కమిటీల ద్వారా పరిష్కరించాలని నూతనంగా ఎన్నికైన కమిటీలు కస్టపడి పనిచేసి తోటి జర్నలిస్టుల సమస్యలు తీర్చడానికి కృషి చేయాల న్నారు, నూతనంగా నియోజకవర్గ ఏపీజేఎఫ్ అధ్యక్షుడు బాబాఫకృద్దీన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పై పోరాడుతానన్నారు,జర్నలిస్ట్ అభివృద్ధికి కృషి చేస్తానని త్వరలో తమ కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు. నియోజకవర్గ కార్యదర్శులుగా గోరంట్ల అంబే వెంకటేష్,ల్ళ్ళు రి మనం న్యూస్ జగదీష్,రొద్దం కిష్టప్ప,గోరంట్ల జనసేన పత్రిక జర్నలిస్ట్ మహేష్ లను ఎన్నుకోగా,పెనుకొండ మండల తిశిరినీ అధ్యక్షుడుగా శి టీవీ మహేష్, ఉపాధ్యక్షుడుగా వడ్డే శ్రీనివాసులు,సోమందేపల్లి మండల అధ్యక్షుడుగా ఆంధ్రప్రభ సుధీర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా మనం పత్రిక శ్రీనివాసులు, కార్య

ఈనెల 26న దివ్యాంగులకు ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ

ప్రతినెల నాలుగవ శుక్రవారం అమలు పరుస్తాం

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్..

పుట్టపర్తి(కలెక్టరేట్) డిసెంబరు 24, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

ఈనెల 26న జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగునని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 26న ఉదయం 10.00 గంటల నుంచి 01.00 గంటల వరకు కలెక్టర్ కార్యాలయంలోని సంబంధిత విభాగాల అధికారులతో కలిసి నిర్వహించబడు తుందని తెలిపారు. ఈ మేరకు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు జి. అర్చనకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. అలాగే ఇకపై ప్రతి నెల నాలుగవ శుక్రవారం ఈ ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తారని, జిల్లాలోని దివ్యాంగులు తమకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు, పెన్షన్లు, పునరావాసం, ఉపాధి, విద్య, ఆరోగ్యం, సహాయక పరికరాలు తదితర అంశాలపై తమ వినతులను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని దివ్యాంగుల ఫిర్యాదులను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వినియోగదారుల చట్టం పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

ప్రతి వస్తువు కొనుగోలు తో పాటు పొందిన సేవలకు బిల్లు ఉంటేనే పరిష్కారానికి మార్గం

కన్స్యూమర్ ప్రొటెక్షన్ సెల్ సభ్యులు కిషోర్ కుమార్

కళ్యాణదుర్గం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర వినియోగదారుల ఫోరం ప్రతినిధి కిషోర్ కుమార్

వినియోగదారుల చట్టం పట్ల అవగాహన పెంచుకొని కొన్న ప్రతి వస్తువుకు పొందిన సేవలకు బిల్లు తీసుకోవడం ద్వారా వినియోగదారుల చట్టం మేరకు న్యాయం పొందే అవకాశం ఉంటుందని కన్స్యూమర్ ప్రొటెక్షన్ సెల్ సభ్యులు కిషోర్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పెన్షన్ భవన్లో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మల్లికార్జున అధ్యక్షతన ఏర్పాటు చేసిన జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్లైన్ లావాదేవీలు పై జగ్రత్త వహించాలని, కొన్న ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలించి ఎమ్మార్పీ ధరలను సరి చూసుకోవాలన్నారు. మెడికల్ షాపులలో మందులు కొనే సందర్భంలో ఎక్స్పైర్ డేట్ లను సరి చూసుకోవాలన్నారు. వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు "జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం తీమ్ "వినియోగదారుల డిజిటల్ న్యాయపరిపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం డిజిటల్ ఈ ఫైలింగ్ కు డిజిటల్ సౌలభ్యం "అన్న అంశం పై జరుగుతుందని పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శితిప్పేస్వామి పేర్కొన్నారు. ఈసమావేశంలో జర్నలిస్ట్ లింగప్రసాద్, కృష్ణ మూర్తి, శివ ప్రసాద్, మరెన్న, ఆంజనప్ప, ఫకృద్దీన్, అనంతనేని నరసింహులు భగవాన్ దాస్, హరి కృష్ణ నాగరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతి పిల్లల్లోనూ పోషకాహారం లోపించకుండా చూడండి సిడిపిఓ

బ్రహ్మసముద్రం డిసెంబర్ 24 ప్రభాతవార్త

అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేస్తున్న దృశ్యం

మండలంలో బ్రహ్మసముద్రం సెక్టార్ లో కోనాపురం మెయిన్ మినీ, నంజ పురం అంగన్వాడి సెంటర్లు సిడిపిఓ లక్ష్మి ప్రసన్న తనిఖీ చేశారు ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేసారు, ప్రతి కార్యకర్త కచ్చితంగా ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఎత్తు బరువులు తూచి పోషణ ట్రాకర్ ఆప్ నందు నమోదు చేయాలి కార్యకర్త లబ్ధిదారులైన గర్భవతులను ప్రధానమంత్రి మాతృవందన యోజనయాప్ నందు వారి వివరాలు నమోదు చేయాలి, బరువు తక్కువ పిల్లలు ఎస్యుడబ్ల్యూ స్టంటింగ్ పిల్లలు ఉంటే వారి తల్లిదండ్రులకి వారి ఆరోగ్య స్థితి గురించి అవగాహన తెలియజేయాలి . మరియున్క్ కి వెళ్లేలాగా చర్యలు తీసుకోవాలి గర్భవతులు బాలింతలకు ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి టేక్ హోమ్ రేషన్ ఎటువంటి అంతరాయం లేకుండా అందించాలి , గృహ సందర్శనలు కచ్చితంగా చేయాలి ప్రీస్కూల్ కార్యక్రమాలు ఖచ్చితంగా జరిగేలాగా చర్యలు తీసుకోవాలి మరియు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనము చిన్నారులకి అందించాలి,సూపర్వైసర్ ఖాసింభి మరియు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

ఈనెల 26న అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు

రొళ్ల డిసెంబర్ 24 ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కేంద్రాలలో ఈనెల 26న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ఫర్ అజీవిక మిషన్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎపీవో ఓబుళప్ప తెలిపారు. అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామసభలలో వేతనదారులు, మేట్లు, శ్రమ శక్తి సంఘాల సభ్యులు, రైతులు, కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 31 వరకు సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులకు గడువు పెంపు

పుట్టపర్తి, డిసెంబరు 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 467 ప్రకారం సాదాబైనామా (రిజిస్ట్రేషన్ కాని) భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ఫారమ్ శ్రీ దరఖాస్తుల స్వీకరణ గడువును 31122027 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానం గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తుందని, భూమిపై స్వాదీనానుభవం కలిగిన చిన్న మరియు సన్నకారు రైతులు మాత్రమే అర్హులు అవుతారని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన రైతులకు స్టాంప్ డ్యూటీ, ట్రాన్స్ఫర్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తిగా మినహాయింపు కల్పించనున్నట్లు తెలిపారు.15062024 వరకు జరిగిన సాదాబైనామా (రిజిస్ట్రేషన్ కాని) లావాదేవీలకు మాత్రమే ఈ విధానం వర్తిస్తుందని, అర్హులైన రైతులు 31122027 లోపు మీ సేవ కేంద్రాలు లేదా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఫారమ్ శ్రీ దరఖాస్తులు దాఖలు చేయవచ్చని సూచించారు. అయితే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పట్టణ ప్రాంత భూములు, చట్ట విరుద్ధ బదిలీలకు సంబంధించిన భూములు ఈ విధానానికి వర్తించవని స్పష్టం చేశారు. అర్హులైన చిన్న, సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. పూర్తి వివరాల కోసం సంబంధిత మండల తహశీల్దార్ కార్యాలయం లేదా రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఉషోదయ పాఠశాలలో ఏసు, శాంతక్లాజ్ వేషధారణలో చిన్నారులు

ధర్మవరంటౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పలు పాఠశాలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్తపేటలో శ్రీఉషోదయ పాఠశాలలోవిద్యార్థులు శాంతాక్లాజ్, మేరిమాత వేషధారణలో పలువురిని అలరింపచేశాయి. అనంతరం విద్యార్థుల నృత్యాలు, గానాలు నాటిక ప్రదర్శన అందరిని ఆకర్షింపచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగభూషణం, అకాడమిక్ ఇనచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా నాగలూరు వద్దగల పి సి ఎం ఆర్ పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చిన్నారులు శాంతాక్లాజ్, మేరిమాతా వేషధారణలతో పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. క్రిస్మస్ ప్రేమ, కరుణకు ప్రతీక అని పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రూపారాజాకృష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహనెడ్డి, ప్రిన్సిపల్ నరేశ్ కుమారెడ్డి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అలాగే కాకతీయ విద్యానికేతన్లో కూడా క్రిస్మస్ సందర్భంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శాంతక్లాజ్ వేషధారణలో చిన్నారులు ఆకర్షింపచేశాయి. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పౌండర్ మేడాపురం రామిరెడ్డి, కరస్పాండెంట్ సెట్టిపి నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపిసూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు అదేవిధంగా యశోద స్కూల్లో డైరెక్టర్ రవీంద్ర, పృథ్వీరాజ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ పండుగ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణ పూర్తి తరహాలో క్రిస్మస్ థీమ్తో అలంకరించబడింది మరియు విద్యార్థులు సాంతా క్లాజ్ రూపంలో, కారల్స్ పాడుతూ, నాటక ప్రదర్శనలతో ఆలవింపజేశారు ఉత్సవం ప్రారంభోత్సవంలో డైరెక్టర్ లు రవీంద్ర, పృద్విరాజ్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ద్వారా ప్రేమ, శాంతి, సేవాభావాలను పిల్లల్లో పెంపొందించుకోవడంతో పాటు సాంప్రదాయ విలువలను తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు. విద్యార్థులందరూ పాటలు, ఆటలు, పేస్ట్ కింగ్ పోటీలు కూడా జరిగాయి. ఈ కార్యక్రమానికి పట్టణంలోని చర్చి పాస్టర్ సామ్యూల్ ముఖ్యఅతిథిగా పాల్గొని పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా చిన్న పిల్లలు క్రిస్మస్ గేయాలను పాడి, నాటకం ద్వారా సందేశాలను అందించడంతో అతిథులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనూఫ్ కుమార్ ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనూఫ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు క్రిస్మస్ డే పర్వదిన వేడుకలు

-ముస్తాబైన క్రైస్తవ ప్రార్థనా మందిరాలు

ఉరవకొండ, డిసెంబర్ 24 ప్రభాతవార్త



నేటి క్రిస్మస్ పర్వదిన వేడుకలకు క్రైస్తవ ప్రార్థనా మందిరాలు కొత్త రంగులు, విద్యుత్ దీపకాంతుల నడుమ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. పట్టణ నడిబొడ్డులోని సీఎస్ఐ చర్చిను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గత మూడురోజులుగా చర్చిల్లోసందడి నెలకొంది. లోకరక్షకుడుయేసుక్రీస్తు జన్మదినాన్ని ఘనంగానిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిఅయ్యాయి.ప్రార్థనా మందిరాల్లో నక్షత్రాలఆకారాలు, క్రిస్మస్ట్రీ,శాంతాక్లాస్వేషదారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గురువారం ఉదయం నుండి సాయం త్రం వరకు ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని కేక్లు కట్చేసి పరస్పరం క్రిస్మస్డే శుభాకాంక్షలు చెప్పుకోవడానికి సర్వ సిద్ధం చేశారు.

రేణుమాకులపల్లి నింబగల్లు గ్రామంలో స్వమిత్వ గ్రామసభలు

-లబ్ధిదారులకు 9(2) నోటీసులు, ప్రాపర్టీ పార్సిల్ నంబర్స్ జారీ

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

గ్రామసభలో పీపీఎం నోటీసులను అందిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి

మండల పరిధిలోని రేణుమాకులపల్లి, నింబగల్లు గ్రామాల్లో బుధవారం స్వమిత్వ గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు రేణుమాకులపల్లిలో 375 మంది, నింబగల్లులో 600 మంది లబ్ధిదారులకు 9(2) నోటీసులు, పీపీఎం (ప్రాపర్టీ పార్సిల్ నంబర్స్) జారీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నోటీసులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమకు తెలియజేయాలని వాటిని పరిగణిలోకి తీసుకొని చేర్పులు, మార్పులు చేయడం జరుగుతుందని సూచించారు. ఆయా గ్రామసభల్లో జీఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మద్ రఫీ, గ్రామ కార్యదర్శి బాల వెంకటేశులు, నింబగల్లు మాజీ సర్పంచ్ బి.యం.శివకుమార్, టీడీపీ నాయకులు కొంకా సిద్దప్ప, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సందర్భంగా వృద్ధ అనాథలకు నూతన వస్త్రాలు పంపిణీ

-మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోలక బాలరామాంజినేయులు సామాజిక సేవ

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

అనాథ వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాలమ హానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోలక బాలరామాంజినేయులు బుధవారం ఉరవకొండ పట్టణంలోనివిఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమంలో అనాథ వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోకల బాలరామాంజినేయులు మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూవస్తున్నాని అందులోభాగంగా అనాథ వృద్ధుల కునూతనవస్త్రాలను పంపిణీచేయడం ఎంతోసంతోషంగా ఉందన్నారు.

వినియోగదారుల చట్టం గూర్చి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

-అనంతపురం డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగాధిపతి డా॥యు.ప్రభాకర్రెడ్డి -ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత ముఖ్యమైన చట్టాల్లో వినియోగదారుల రక్షణ చట్టం ఒకటని దాని గురించి ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అనంతపురం పురుషుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగాధిపతి, బీవోఎస్ సభ్యులు డా॥యు.ప్రభాకర్రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అధ్యక్షతన కళాశాల వాణిజ్య విభాగం ఇంచార్జ్, వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, వాణిజ్య విభాగాధిపతి నీలి వెంకటేశులు ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా॥యు.ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపడానికే వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబరు 24న దేశంలో అమలులోకి వచ్చిందన్నారు. 2019 నుంచి జాతీయ వినియోగదారు దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలు కొన్న ప్రతి వస్తువులపై బిల్లు తీసుకొని మోసాలను అరికట్టాలని విద్యార్థులకు సూచించారు. వాణిజ్య విభాగం ఇంచార్జ్ టి.ఎన్.మస్తానప్ప, ఇంచార్జ్ నీలి వెంకటేశులు మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల రక్షణ చట్టం గురించి అవగాహన కలిగి ఉన్నపుడే చట్టం ద్వారా మనం న్యాయం పొందడానికి వీలుంటుందన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటి ముఖ్య అతిథి డా॥యు.ప్రభాకర్రెడ్డిను షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యం.సుధాకర్ యం.పరమేష్, డి.ప్రభాకర్, జె.నాగేంధ్రరెడ్డి, బి.రామాంజినేయులు, యు.సీతారామగుప్త తదితరులు పాల్గొన్నారు.

చౌకధాన్యం డిపో డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా గుడి బండయ్య

-ఉరవకొండ సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా నూతన అధ్యక్షులు గుడి బండయ్య

చౌకధాన్యం డిపో డీలర్ల సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఉరవకొండ పట్టణానికి చెందిన గుడి బండయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణం

అనంతపురం జిల్లా చౌకధాన్యం డిపో డీలర్ల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన గుడి బండయ్యను సన్మానించిన దృశ్యం

లోని తొగటవీర క్షత్రీయ కళ్యాణ మండపంలో బుధవారం జిల్లా చౌకధాన్యం డీలర్ల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా బోయ రాము (అనంతపురం), ప్రధాన కార్యదర్శిగా భరత్ చౌదరి (రాప్తాడు), ఉప కార్యదర్శిగా బసవరాజు (కళ్యాణదుర్గం), కోశాధికారిగా రంగనాయకులు (తాడిపత్రి), డైరెక్టర్లుగా (ఈసీ మెంబర్స్) బాలు (గుంతకల్లు), శివ (శింగనమల), వీరన్నగౌడ్ (గుంతకల్లు), సత్య (రాయదుర్గం)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు గుడి బండయ్య మాట్లాడుతూ చౌకధాన్యపు డిపో డీలర్ల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. డివిజినల్ కమిటీలను అనంతపురంలో నిర్వహించే సమావేశంలో ఎన్నుకోవడం జరుగుతుందని వివరించారు. కాగా జిల్లా నూతన అధ్యక్షులు గుడి బండయ్యను చౌకధాన్యం డిపో డీలర్లు షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

తెల్లకుసుమ పంటలో జింకు, ఇనుపదాతు లోపం గుర్తింపు

-'పొలం పిలుస్తోంది'లో సూచనలందించిన ఏవో బ.రామకృష్ణుడు

నింబగల్లులో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో తెల్ల కుసుమ పంటను పరిశీలిస్తున్న ఏవో బ.రామకృష్ణుడు

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

తెల్లకుసుమ పంట లో జింకు, ఇనుపదాతు లోపం ఉందని దీని నివారణకుగాను రైతు లు అగ్రోమిన్ మ్యాక్స్ 250 గ్రాములు 100 లీటర్ల చొప్పున నీటిలో కలిపి ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని మండల వ్యవసాయా ధికారి బి.రామకృష్ణుడు సూచించారు. మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించి గ్రామానికి చెందిన కొంకా ప్రకాశం అనే రైతు సాగు చేసిన తెల్లకుసుమ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ పంట 60 రోజుల కాలవ్యవధిలో ఆరోగ్యంగా ఉందని అక్కడ క్కడా లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలువ ఉండటంవల్ల భూమి పై పొరలలో ఉన్న సూక్ష్మ పోషకాలు జింకు, బోరాను, ఇనుము భూమి లోపలి పొరల్లోకి వెళ్లిపోవడంవల్ల జింకు, ఇనుపదాతు లోపం లక్షణాలు కనిపిస్తున్నాయని వివరించారు. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంవల్ల తెల్లకుసుమలో పేనుబంక వచ్చే అవకాశం ఉందని దీని నివారణకుగాను తయోమితాక్సం 1 గ్రాము/ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. బ్యాక్టీరియా ఎండు తెగులు, ఆకుమచ్చ తెగులు సోకే అవకాశం ఉన్నందువల్ల దీని నివారణకుగాను ఫ్లాంటోమైసిన్ లేదా బ్యాక్టీరియా మైసిన్ మరియు తయోఫినెట్ మిథేల్ అనే మందును ఎకరాకు 250 గ్రాముల చొప్పున 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయవలెనని సూచించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యంత్ర పరికరాల రాయితీలో ఉన్న సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది తెలిపారు.

హిందువులంతా ఒక్కటై శత్రు దేశాలను తరిమికొట్టాలి...!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిరసన తెలుపుతున్న దృశ్యం

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణ హోమాన్ని నిరసిస్తూ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు పట్టణ ప్రజల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొనసాగింది. ఈ కొవ్వొత్తుల ర్యాలీ కాలేజీ సర్కిల్ నుంచి ప్రారంభమై కళా జ్యోతి సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తిరిగి అంబేద్కర్ విగ్రహానికి చేరుకొని అక్కడ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ హెతర దేశాలలో హిందువులపై పైశాచికంగా అనగదొక్కడంలో భాగంగా ఉన్మాది చర్యలకు పాల్పడడం హేమమైన చర్య అన్నారు. బంగ్లాదేశ్ ను హిందూ యువకున్నీ పోలీస్ స్టేషన్ నుంచి బయటకు పట్టుకొచ్చి బట్టలు లేకుండా ఊడదీయడమే కాకుండా ఆయనపై పెట్రోల్ పోసి తగలబెట్టి ఘోరంగా చంపేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సెక్యులరిజం అనేది పేరుకు మాత్రమే ఉందని కొన్ని దేశాలకు సెక్యులరిజం అర్థం కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. గత ఐదారేళ్లుగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి మత వాదుల చేతిలో హిందువులు అనగదొక్కబడుతున్నారన్నారు. ఇప్పటికైనా హిందువులంతా మేల్కొనాలని ప్రతి ఒక్కరం ఐక్యంగా ఉంటూ ప్రజాస్వామ్య బద్దంగానే ప్రతిఘటించి మనల్ని మనము కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యోగ అసోసియేషన్, విశ్వహిందూ పరిషత్, హిందూ సోదరులు, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు...

ధర్మవరం రూరల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త

క్రిస్మస్ వేడుకలకు చర్చ్లో అలంకరణ చేస్తున్న దృశ్యం

క్రిస్మస్ వేడుకలకు ధర్మవరం పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న ఎస్ ఐ యు చర్చ్ వద్ద క్రిస్మస్ వేడుక పురస్కరించుకుని అంగరంగ వైభవంగా విద్యుత్ అలంకరణతో అన్ని ఏర్పాట్లతో ముస్తాబయ్యాయి. మార్కెట్లో ఉన్న చర్చి కాంతులు వెదజల్లుతూ... పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చర్చ్ఫాదర్ ఎస్హెచ్జాన్, సెక్రటరీ సుకుమార్ మాట్లాడుతూ.. ఎస్సై యు చర్చ్ 1962 సంవత్సరంలో నిర్మాణం చేసినట్లు వివరించారు. ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రత్యేక ప్రార్థనలుచేయడం ఈచర్చ్ యొక్క ప్రాముఖ్యత అన్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని గురువారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుందన్నారు. ఏసుప్రభు యొక్క గొప్పతనం గురించి ఫాదర్ వివరిస్తారని చెప్పారు... రైల్వే స్టేషన్ వద్దఉన్న చర్చ్లో క్రిస్మస్వేడుకలుకోసం ఏర్పాట్లు సిద్ధంచేశారు. దీపాలంకరణతోపాటు వివిధరకాల రంగుకాగితాలతో ప్రత్యేక క్రిస్మస్ సందడి నెలకొంది.

ఘనంగా ఎంజేఎం పాఠశాల తృతీయవార్షికోత్స వేడుకలు

ముఖ్య అతిథులుగా ఎస్సై, మాజీ జెడ్పిటిసి

అమరాపురం డిసెంబర్ 24 ప్రభాతవార్త

పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న దృశ్యం

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో

04ATP24_04ATP24.qxd 24-12-2025 PM 11:34 Page 1

ఆలోచన అదిరింది..సుహాసిని మెరిసింది..!

ః వెన్నంటే స్ఫూర్తి..విజయాలే కీర్తి - జాతీయ స్థాయికి కోనుప్పలపాడు విద్యార్థిని

ప్రయోగ పరికరంతో విద్యార్థిని సుహాసిని

రాష్ట్రస్థాయి పోటీలో ప్రశంసాపత్రంతో సుహాసిని

రాష్ట్రస్థాయి సంచాలకుని చేతుల మీదుగా ప్రశంసలందుకుంటున్న సుహాసిని

యాడికి(తాడిపత్రి), డిసెంబరు,24,(ప్రభాతవార్తః విజయవాడలో బుధవారం నిర్వ హించిన రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విశేష ప్రతిభ కనబరచిన యాడికి మండలం కోనుప్పల పాడు ఉన్నత పాఠశాల విద్యార్థిని సుహాసిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై పలువురి ప్రశంసలు అందుకుంటోంది. చోదకులు వాహనం తోలుతూ తూలితే అప్రమత్తం చేసేలా సుహాసిని తయారు చేసిన పరికరం అందరి మన్ననలు అందుకుంది. సుహాసినిలోని ఆసక్తిని గమనించి ప్రోత్స హించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజ్ఞాన ప్రదర్శనలో మేటిగా రాణించేలా చేయడంలో సైన్సు ఉపాధ్యా యురాలు కృపావతి కృషి ప్రశంసనీయం. ప్రస్తుతం ప్రపంచంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం, వికలాంగులుగా మారడంతో ఆయా బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, అలాంటి రోడ్డు ప్రమా దాల నివారణలో ప్రధాన పాత్ర పోషించేలా సుహాసిని ఓ ప్రత్యేక పరికరం (ఇంటిలిజెన్స్ స్మార్ట్ సన్‌గ్లాస్) తయారు చేయడంలో కృపావతి పాత్ర అభినందనీయమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ విద్యార్థినికి వెన్నంటే ఉంటూ స్ఫూర్తి నింపి, వరుసగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజయ కీర్తిని అందించిన తమ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంతో అభినందనీయులని ప్రధానోపాధ్యా యులు చిన్నపెద్దన్న తెలిపారు. మండలం నుంచి మొదటి సారి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యా ర్థినిగా సుహాసిని నిలిచిందని, ఇందుకు సహకరించిన ప్రధానాపో ధ్యా యు లు చిన్నపెద్దన్న, సహచర ఉపాధ్యాయులు అరుణ కుమారి, విజయ లక్ష్మిలతో పాటు వెన్నంటి సహకరించిన డీఎస్సీ కోఆర్డినేటర్ నరసింహా రెడ్డిలకు పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర ఓ ప్రకటనలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా ఈ విద్యార్థిని రాణించాలని పీఆర్టీయూ తరపున ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పేదల ప్రాణరక్షణకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోంది మంత్రి సవిత

- 53 మంది లబ్ధిదారులకు రూ.25,78,037 చెక్కులను అందచేసిన మంత్రి సవిత

సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతో మంత్రి సవిత

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ డిసెంబర్ 24 (ప్రభాతవార్త)

పేదల రక్షణకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని మంత్రి సవిత తెలి పారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం పెనుకొండ నియోజ కవర్గ పరిధిలోని 5మండలాలకు చెందిన పేద, నిరుపేద కుటుంబా లకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదల జీవితాలకు సంజీవనిగా మారిందని,తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఈనిధి ప్రాణర క్షణగా నిలుస్తోందని అన్నారు.పేద లసంక్షే మానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నారని తెలిపారు. మండలా లవారీగా లబ్ధి పొందిన లబ్ధిదారులు పరిగి మండలంలోనీ 10 మంది లబ్ధిదారులకు రూ.689276/, సోమందేపల్లి మండలం లోని 11 మంది లబ్ధిదారులకు రూ.376862/, రోద్దం మండలంలోని 10మంది లబ్ధిదారు లకు రూ.54 5610/, పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 8మంది లబ్ధిదారులకు రూ.315524/, పెనుగొండ మండలం రూరల్ పరిధిలోని 6మంది లబ్ధిదారులకు రూ.256335/, గోరంట్ల మండల పరిధిలోని 8 మంది లబ్ధిదారులకు రూ.394430/,చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, వాల్మీకి కార్పొరే షన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు,మండల కన్వీనర్లు ఈశ్వర్ ప్రసాద్, వెంకటేశులు,గోవిందరెడ్డి, బాలకృష్ణ చౌదరి,నరహరి, మాజీ జెడ్పి టిసిలు, బాలాజీ, నారాయణస్వామి, సూర్యనారాయణ, పాలసముద్రం సింగల్ విండో ప్రెసిడెంట్ బెల్లాలచెరువు చంద్ర, ఇస్లాపురం సింగల్ విండో ప్రెసిడెంట్ పోతిరెడ్డి,గోరంట్ల సర్పంచ్ భర్త టిడిపి నాయకులు నాగేనాయక్ , టిడిపి నాయకులు నిమ్మల శ్రీధర్ ,పెనుకొండ మండల నాయకులు మాజీ మండల కన్వీనర్‌లు సిద్ద య్య, సిద్దలింగప్ప, టిడిపి పట్టణ అధ్యక్షురాలు రమణమ్మ, మహిళా నాయకురాలు చంద్రకా ంతమ్మ,నాయకులు సోమశేఖర్,బాబుల్ రెడ్డి,త్రివేంద్ర నాయుడు,దుద్దె బండ వాల్మీకి రామకృష్ణ,కౌన్సిలర్ గీత హనుమంతు ,ఆదిశేషు, మాజీ సర్పంచ్ అశ్వత్ నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

16 కోట్లతో మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్, 6 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ మార్కెట్

- డి పి ఆర్ తయారీకి కౌన్సిల్ ఆమోదం - మరణించిన మున్సిపల్ ఉద్యోగుల స్థానంలో కారుణ్య నియామకాలకు ఆమోదం - పలు వార్డులలో సిసి రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి ఆమోదం - వైసిపి కౌన్సిలర్లు గైర్హాజరు

ప్రసంగిస్తున్న చైర్మన్ తలారి గౌతమి

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

కళ్యాణదుర్గం డిసెంబర్ 24 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మున్సిపల్ సమావేశ భవనంలో చైర్మన్ తలరి గౌతమి అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ తలారి గౌతమి మాట్లాడు తూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులోనూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు తాగునీరు డ్రైనేజీ సమస్యలు లేకుండా వా ర్డు సభ్యులు కృషి చేయాలని సూచించారు. అనంతరం జరిగిన కౌన్సి ల్ సమావేశంలో కళ్యాణదుర్గం పట్టణ నడిబొడ్డున ఉన్న పాత మున్సిపల్ ఆవరణలో సుమారు 16 కోట్ల వ్యయంతో పిపిపి విధానంలో బహుళ అంత స్తుల మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం, మరో 6 కోట్లతో డంపింగ్ యార్డ్ స్థలంలో ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ మార్కెట్ నిర్మాణానికి సంబంధించి జిపిఆర్ తయారు చేయడానికి అవసరమైన నిధు లు మంజూరు చేసేందుకు ప్రతిపాదనను ఆమోదించారు. వీటితోపాటు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు నిర్మాణానికి ప్రతి పాదనలు ఆమోదించారు. మున్సి పాలిటీ పరిధిలో కుక్కల దాడులను అదుపు చేయడానికి వాక్సినేషన్ చేయించి తిరిగి వాటిని యధా స్థలంలో వదిలివేయడానికి నిర్దేశించిన ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించింది. అలాగే పబ్లిక్ టాయి లెట్లను ప్రభుత్వ ఆసుపత్రి వెనుక వైపు, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద, అలాగే అక్కమ్మ కొండ వద్ద కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణానికి రూ. 41.76 లక్షల ప్రతి పాదనను ఆమోదించారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్ధ కార్మి కులలో మృతి చెందిన కుటుంబాలకు సంబంధించిన వారికి కారుణ్య నియామకాల కోసం ప్రతిపాదనలను ఆమోదిం చారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు గైర్హాజర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృ ష్ణ భార్గవ్ మేనేజర్ అశ్వత్ నారాయణ టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హిందూ మైనారిటీల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఎం.ఎస్.ఎం.ఇ.పి.సి చైర్మన్ క్రిష్ణ

చైర్మన్ క్రిష్ణ

బుక్కరాయసముద్రం డిశంబర్ 24 ప్రభాతవార్త

ఇండియా బంగ్లాదేశ్ లో హిందూ, మైనారిటీల పై జరుగుచున్న దాడులు,వేదింపులు లక్ష్యంగా చేసుకున్న హింసను తీవ్రంగా ఖండిస్తోంది,ఈ ఘటనలు మానవహక్కులకు విర్దుమైనవిగా ఎం.ఎస్.ఎం.ఇ.పి.సి రైర్మన్ క్రిష్ణ తీవ్రంగా ఖండిస్తోంది.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లడుతూ ఘటనలు మానవ హక్కులకు ప్రజాస్వామ్య విలువలకు ప్రాంతీయ శాంతి -స్థిరత్వాలకు విరుద్ధమైనవిగా అభిప్రాయపడుతోంది.ఇటీవల కాలంలో భారత దేశ సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా సాగుతున్న కుట్రలు,భారత వ్యతిరేక ప్రచారం పై ఎం.ఎస్.ఎం.ఇ.పి.సి తీవ్ర ఆంధోళన వ్యక్తం చేస్తుంది. ఇలాంటి పరినామాలు ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను దెబ్బతీసే ప్రమాదం కలిగిస్తున్నాయి.దేశ వ్యాప్తంగా మైక్రో,చిన్న, స్టార్టప్ పరిశ్రమలను ప్రతినిధ్యం వహిస్తున్న భారత ప్రధాని నరేంద్రమోడి నాయక త్వంలో సంపూర్ణ మద్దతు ప్రకటి స్తోంది.దేశ భద్రత, మానవ హక్కుల పరి రక్షణ జాతీయ ప్రయోజనాల కోసం భారత ప్రభుత్వం తీసుకునే దౌత్య వ్యూహాత్మక,ఆర్థిక చర్యలను ఎంఎస్ఎం ఇపిసి సమర్థిస్తోంది.ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌తో ఉన్న ద్వై పాక్షిక సంబంధాలు ముఖ్యంగా వా ణిజ్యం,ఆర్థిక సహ కారాలు పునపరి శీలించి అవసరమైతే పరిమితం చేయాల్సిన అవసరం ఉంద న్నారు. హిం దూ మైనార్టీల భద్రతకు స్పష్టమైన హామీలు లభించేవరకు భారత వ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిస్థాయి అడ్డుక్ట పడేవరకు బాధ్యుల పై తగిని ఒన చర్యలు తీసుకొనే వర కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఇ యూనిట్లు వ్యాపార సంస్థలు ఎగుమతిదారులు దిగుమతి దారులు బంగ్లాదేశ్‌తో వాణిజ్య లావాదేవీలను స్వచ్ఛందంగా పరి మితం చేయాలని పిలుపఉఎనిచ్చారు.

జర్నలిస్టుల ఆవేదనను మన్నించిన కలెక్టర్

.. ప్రెస్ క్లబ్ లోకి షరతులతో కూడిన అనుమతి ... ప్రెస్ క్లబ్ తెరిచే వేళలు ఇవే

ప్రెస్‌క్లబ్ తెరుస్తున్న సిబ్బంది

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 24,(ప్రభాతవార్త)కొన్ని అనివార్య కారణాలవల్ల మంగళవారం మూత పడిన అనంతపురం లోని ప్రెస్ క్లబ్ బుధవారం తెరిచేందుకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ షరతులతో కూడిన అనుమతులు ఇచ్చినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం సీనియర్ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ను కలిసి పరిస్థితులను వివరించడంతో వారి ఆవేదనను మన్నించిన కలెక్టర్ ప్రెస్ క్లబ్ కార్యకలాపాలకు అంతరాయం లేకుండా అనుమతి ఇచ్చినట్లు తెలిసింది.. ప్రెస్ క్లబ్ తెరిచే వేళలను కూడా ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రతిరోజు ఉదయం 7:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రెస్ క్లబ్ తెరిచి ఉంటుంది. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి నాలుగు గంటల వరకు మూసి వేయడం జరుగుతుంది. తిరిగి , మధ్యాహ్నం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రెస్ క్లబ్ తెరిచి ఉంటుంది . జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం

సైబర్ నేరాలలో చిక్కకుండా ఉండాలంటే అవగాహన, అప్రమత్తత అవసరం

- నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ జగదీష్

సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అనంతపురం కలెక్టర్ డిసెంబర్ 24 ప్రభాతవార్త జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో స్థానిక కేశవ రెడ్డి స్కూల్ నందు అవగాహన సద స్సు నిర్వహించిన అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు. సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ మహిళా చట్టాలు, గంజాయి తదితర అంశాలపై అవగాహన చేసిన నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్. విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, శక్తియాప్ ప్రయోజనాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను సరైన మార్గంలో ఉపయోగించకపోవడం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, గంజాయి వినియోగం వల్ల ఆరోగ్యానికి మరియు భవిష్యత్తుకు కలిగే నష్టాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, మరియు పోక్సో చట్టాల ప్రాముఖ్యతను తెలియజేశారు. అత్యవసర సేవల కోసం డయల్ 100 , 112 సేవలను వినియోగించే విధానాన్ని వివరించి, ఈ సదస్సుల ద్వారా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం

మాట్లాడుతున్న కళాశాల వైస్ చైర్మన్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మె ంట్ విభా గం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై మాట్లాడుతూ..మనం కొనే ప్రతి వస్తువులో నూ, సేవలోనూ లోపం లేకుండా సరైన ధర, తూకం, నాణ్యత, స్వచ్ఛత కలిగినవి పొందే హక్కు వినియోగదారులకు ఉందన్నారు. కానీ ప్రస్తుత కాలంలో మోసాలు ఎక్కువై పోయాయి. చివరికి మనం తాగే పాల్లు, నీళ్లలో కూడా నాణ్యత లేకుండా పోతుందని తూకాల్లో భారీగా తేడాలు ఉంటున్నాయన్నారు. వీటిపై ఎవరైనా ప్రశ్నిస్తే, నిలదీస్తే తప్ప న్యాయం జరగడం లేదన్నారు. ఈ తరహా మోసాలను అరికట్టాలంటే వినియోగదారులే మేల్కొ నాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ మేనేజ్‌మె ంట్ విభాగం అధ్యాపకులు ఏ.నాగలక్ష్మి, సి.విశ్వతేజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష పే చర్చ

- ఒక నిమిషం, ఒక ప్రశ్న, ఒక క్లిక్‌తో ప్రధానిని కలిసే సువర్ణ అవకాశం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులలో, వారి తల్లిదండ్రులలో, ఉపాధ్యాయులలో పరీక్ష పట్ల భయం, ఒత్తిడి పోగొట్టడమే ఈ పరీక్ష పే చర్చ యొక్క మ ఉఖ్య ఉద్దేశ్యమని అనంతపురం జిల్లా విద్యా శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశ ప్రధానితో ఢిల్లీ వెళ్లి ప్రత్యక్షంగా పాల్గొనే సువర్ణ అవకాశం ఉంటుంది. జనవరి 11వ తేది వరకు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధాయయులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని ప్రతి ఒక్కరు లింకు ద్వారా ఆన్‌లైన్‌లో నమోదుచేసుకుని ఈ బృహత్తరమైన కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

మినర్వా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

స్థానిక అశోక్‌నగర్‌లోని మినర్వా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాంటాక్లాజ్, ఏంజిల్స్ వేషధారణలో కన్నులవిందు చేశారు. అ లాగే క్రీస్తు జననం అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన స్కి ట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పా ండెంట్ భాస్కర్‌రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావాలను పెంపొందించే మహత్తర పండుగ అని పేర్కొ న్నారు. విద్యార్థులు మంచి విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు.

జిల్లా స్థాయిలో ఉమ్మడి వనరులు అభివృద్ధి కార్యక్రమంపై ఉపాధి హామీ సిబ్బందికి శిక్షణ

సమావేశంలో చర్చిస్తున్న అధికారులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

ఉమ్మడి వనరులు పునరుద్ధరణ, జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాజెక్టు అమలులో బాగంగా బుధవారం అనంతపురం జిల్లా డ్వామా పీడీ కార్యాలయంలో 6 మండలాల ఉపాధి హామీ సిబ్బందికి డ్వామా పీడీ యన్. సలీంభాషా ఆధ్వర్యంలో జిల్లాలో స్థాయిలో ఉమ్మడి వనరుల అభివృద్ధి, ఎస్ఎంసి ఫ్రక్చర్స్ పైన ఒక్క రోజు ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఐటిసి, వైడిఓ, ఎస్ఎఆర్‌డిఎస్ సంస్థ వారి అనుసంధానంతో ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నార్పల, శింగనమల, బుక్కరాయసముద్రం, పుట్లూరు ఎల్లనూరు పెద్దపప్పూరు మండలాలు సంబంధించిన ఉమ్మడి వనరుల గ్రామాలలో గుర్తించిన ఉమ్మడి వనరుల్లో 2025-26 సంవత్సరంనకు సంబంధించి వర్క్ ప్లానింగ్‌లో డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్‌లో పొందుపరిచిన వర్క్స్ పొందుపరచడంపై సమావేశంలో జెడ్పి సీఈఓ జి శివశంకర్ చర్చించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో, జడ్పి సీఈవో జి.శివశంకర్, డిడబ్ల్యూఎంఎ పిడి ఎన్.సలీం బాషా, జె.విశాలాక్షి, ఐటిసి ప్రాజెక్టు ఇంజనీర్ ప్రాజెక్టు ఇంజనీర్ ఆర్.సుధాకర్ రెడ్డి అడిషనల్ పీడీ వాటర్ షెడ్ ఎపిడి సిబి విజయ్ కుమార్, అసిస్టెంట్ పిడి చెన్నకేశవులు, 06 మండలాల ఐడబ్ల్యూఎంపి ప్రాజెక్టు ఆఫీసర్స్, మేనేజర్ పి.లక్ష్మినారాయణ ప్లాంటేషన్ మేనేజర్ పి.క్రాంతి, సాడ్స్ ప్రాజెక్టు మేనేజర్ ఎం ఫ్లోరెన్స్ దీప డిప్యూటీ రీజనల్ ఆఫీసర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఏ నీలవేణి ఎఫ్ ఎస్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, కృష్ణ, ఆరు మండలాల ఏపీవోలు టెక్నికల్ అసిస్టెంట్లు ఈసీలు, సాడ్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ రంగారెడ్డి, విశ్వేశ్వర, దామోదర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

శ్రీరామకృష్ణ విద్యాలయం పాఠశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రిస్మస్ గీతాలు, ప్రసంగాలు, నాటికలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సి.పి.ఐ శతజయంతి ఉత్సవాల ఘనంగానిర్వహించాలి

సిపిఐ నియోజక కార్యదర్శి నారాయణస్వామి

మాట్లడుతున్న సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి

బుక్కరాయసముద్రం డిశంబర్ 24 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి పిలుపునిచ్చారు.బుదవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గం ఇన్‌చార్జి కామ్రేడ్ రాజారెడ్డి,నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ భారత్ కమ్యూనిస్టు పార్టీ స్థాపించి నేటికి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శతజయంతి ఉత్సవాలలో భాగంగా శింగనమల నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రల్లోను సిపిఐ పార్టీ శాఖలు ఉన్న అన్ని గ్రామాల్లోను పార్టీకి సంబందించిన కాలనీల్లో జెండాలు ఎగరేస్తూ పెద్దఎత్తున పండుగలాగ వేడుకలు చేసుకోవాలని తీర్మానించడం జరిగింది.బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో జరుగు జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం ఇన్‌చార్జి రాజారెడ్డి,కార్యదర్శి నారాయణస్వామి,మండల కార్యదర్శి బండి రామక్రిష్ణ పాల్గొంటారు.

ఏ సి పి డి ఎస్ వి గా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ రెడ్డి

బాధ్యతలు చేపట్టిన ఏసీబి డిఎస్పి ప్రసాద్ రెడ్డి

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 24 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో మంగళవారం ఏసీబీ డీఎస్పీగా ప్రసాద్ రెడ్డి బాధ్యతల చేపట్టారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఏ ప్రభుత్వ కార్యాలయాలోనైనా వారు చేయాల్సిన పనికి లంచం డిమాండ్ చేస్తే వెంటనే మాకు తెలియజేయాలని డి.ఎస్.పి ప్రసాద్ రెడ్డి చెప్పారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ కూడా 10 64 తో పాటు డిఎస్పి ప్రసాద్ రెడ్డి సెల్ నెంబర్ 944 044 6181 కు సమాచారం ఇవ్వాల న్నారు. తనతో పాటు మోహన్ ప్రసా ద్, జయమ్మ, హమీద్ ఖాన్ అధికారు లు ఉంటారు. వీరికి కూడా సమాచారం ఇవ్వచ్చునన్నారు. అలాగే సమాచా రం ఇచ్చిన వ్యక్తి పేరు రహస్యంగా పెడతామన్నారు. ఎవరైనా తన పని కోసం లంచం అడిగిన వెంటనే తమ కార్యాలయానికి వచ్చి ఆయన ఆవేదన తెలియజేస్తే దాని ప్రకారం మేము ఆ అధికారి పనితీరుపై విచారణ చేసి అరెస్ట్ చేస్తామని ఆయన అన్నారు. ఏ స్థాయి అధికారైన వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన చెప్పారు.

లోకానికి సరైన మార్గాన్ని చూపిన యేసు క్రీస్తు

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

తమ జీవితం మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని యేసు క్రీస్తు చూపించారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. క్రిస్మ స్‌పండుగను పురస్కరించుకుని క్రైస్తవ సోదరీ సోదరీ మనులకు శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ..కరుణ, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ అని విశ్వమానవాలికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణా మయుడు యేసు క్రీస్తు అని కొనియాడారు. సమాజంలో చెడును పక్క పెట్టి మంచిని పెంపొందించాలని, తన బోధనల ద్వారా యేసు క్రీస్తు మనల్ని సన్మార్గంలో నడిచేలా చేశారన్నారు. ప్రతి ఒక్కరు స్వార్థాన్ని వీడితేనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేశారు.

ఆంధ్ర అండర్ 15 జట్టుకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

తేజశ్విని చక్రిక మన్విత

అనంతపురం సిటీ, డిసెంబర్ 24 ప్రభాతవార్త

ఆంధ్ర అండర్-15 జట్టుకు జిల్లా నుంచి చక్రిక, తేజశ్విని ఎంపిక కాగా స్టాండ్‌బై క్రీడాకారిణిగా మన్విత ఎంపిక య్యారు. బిసిసిఐ అండర -15 ఇంటర్ స్టేట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆంధ్ర బాలికల జట్టుకు జిల్లా నుంచి వీరు ఎంపికయ్యారు. నాగ్‌పూర్‌లో జనవరి 2 నుంచి 10 వరకు జరగనున్న ఇంటర్ స్టేట్ మ్యాచ్‌లలో వీరు పాల్గొనను న్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరికి చెందిన తేజశ్విని, అనంతపురం కు చెందిన చక్రిక, మన్వితలు గతంలో జరిగిన అనేక మ్యాచ్‌లలో ప్రతిభను కనబర్చ